రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## నేడు బోనాలు..ఏర్పాట్లు పూర్తి

**ఘట్‌కేసర్, జూలై 19, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో ఆదివారం బోనాల ఉత్సవాలు జరుగనున్నాయి. సికింద్రాబాద్ మహంకాళీ అమ్మవారి బోనాల తర్వాత వచ్చే ఆదివారం కాలనీలో బోనాల పండగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఎన్‌ఎఫ్‌సీనగర్, బొక్కోనిగూడ, చందుపట్లగూడలో గ్రామదేవతల ఆయాలను అలంకరించి బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఎన్‌ఎఫ్‌సీకాలనీలో గ్రామదేవతలు చిత్తారమ్మ, పోచమ్మ దేవాలయాలకు ఉత్సవ కమిటీ సభ్యులు రంగులు వేయించి అవసరమైన ఏర్పాట్లు చేయిస్తున్నారు.
గుడి పరిసరాలను శుభ్రం చేయించి, కాలనీల్లో వీధిదీపాలకు మున్సిపల్ సిబ్బంది మరమ్మత్తు పనులు చేపడుతున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు బోనాల ఏర్పాట్ల పనులను పరిశీలించారు. మాజీ కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి జంపాల రమేశ్, మాజీ వార్డుసభ్యులు విబి.వెంకటనారాయణ, కమిటీ సభ్యులు వరికుప్పల లింగస్వామి, జె.యాదగిరిరావు, బండారు వెంకట్‌రావు, ఎం.హరిప్రసాద్‌పాల్గొన్నారు.

## టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్‌గా బక్కరెడ్డి యాదిరెడ్డి నియామకం

**చేవెళ్ల, జూలై 19, ప్రభాతవార్త**



టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్‌గా మల్కాపూర్ గ్రామానికి చేందిన సీనియర్ న్యాయవాడి బక్కరెడ్డి యాదిరెడ్డిని నియమించారు.శుక్రవారం టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్‌గా ఎన్నుకోబడిన బక్కరెడ్డి యాదిరెడ్డిని ప్రముఖ న్యాయవాదులు నరేన్ రాజు, పట్లోళ్లజగన్‌మోహన్‌రెడ్డి, రఘునందన్‌లు శాలువాతో ఘనంగా సన్మానించారు.
లీగల్ సెల్ వైస్ చైర్మన్‌గా నియమించినందుకు పార్టీ వ్యవస్థను బలోపేతం చేస్తానిన బక్కరెడ్డి యాదిరెడ్డి అన్నారు. బిజెపి మతోన్మాద చర్యలను ప్రోత్సహిస్తుందని, పార్టీ సిద్దాంతాలు, ప్రజాస్వామ్య నిబద్దతల పట్ట కాంగ్రెస్ పార్టీ కట్టుబది ఉందన్నారు.

## జిల్లాలో 35 మంది ఎస్ఐల బదలీ..
### -వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి



**వికారాబాద్, జులై 19, ప్రభాతవార్త :** జిల్లాలో 35 మంది ఎస్ఐ లకు స్థాన చలనం లభించింది. అందులో ప్రొహిబిషన్ ఎస్ఐ లకు, వెయిటింగ్‌లో ఉన్న వారికి నూతన పోస్టింగ్‌లను పోలీసు ఉన్నతాధికారులు కల్పించారు. ఈ బదిలీల పై కొందరు సంతృప్తి వ్యక్తం చేయగా..మరికొందరు పెదవి విరుస్తున్నారు. కోడంగల్ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న కె.గోపాల్ ధారూరు ఎస్ఐ-2 గా బదిలీ అయ్యారు. వెయిటింగ్ లో ఉన్న ఎస్ఐ ఎం.స్వామిదాసు ను వికారాబాద్ సీసీఎస్ కు బదిలీ అయ్యారు. అదేవిధంగా వెయిటింగ్‌లో ఉన్న ఎంఏ సాజిత్ ను కరణ్‌కోట్ ఎస్ఐ-2, వై.యాదగిరి ను దుద్యాల్ డీడీటీ గా అటాచ్ చేశారు. వికారాబాద్‌లో ఉన్న వి.శ్రీశైలం యాదవ్ ను వికారాబాద్ వీఆర్ గా బదిలీ చేశారు. దోమ ఎస్ఐ గా ఉన్న జి.ఆనంద్‌కుమార్‌ను వికారాబాద్ పీసీఆర్ కు బదిలీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న కడల వేణుకుమార్‌ను పెద్దేముల్ కు, సున్నం రాఘవేందర్‌ను ధారూరుకు, రమావత్ శ్వేత ను డీఎస్‌బీ వికారాబాద్ కు, జి.పృథ్వీక్ ను నవాబుపేట్, కె.విఠల్ ను యాలాల, పోగుల శ్రీశైలం ను దోమ, మర్పల్లి ప్రవీణ్‌కుమార్ ను వికారాబాద్ ఎస్ఐ-2, బంగారు రాజ్‌కుమార్ ను దౌల్తాబాద్, గాడొళ్ల పుష్పలత ను కరణ్‌కోట్, వాదిత్య వసంత్ యాదవ్ ను తాండూరు టౌన్ ఎస్ఐ-2, బర్దిపూర్ మోహన్‌కృష్ణ ను పరిగి, మర్పల్లి మీనాక్షి ని కోడంగల్, రాథోడ్ వినోద్ ను తాండూరు టౌన్, ఎండి సుమన్ అలీ ను బషీరాబాద్, శ్వేత ను డీఎస్‌బీ భరోసా కేంద్రానికి, ధారూరు ఎస్ఐ డి.అనిత ను వికారాబాద్ మహిళా పీఎస్ కు, బొంరాస్‌పేట్ ఎస్ఐ అబ్దుల్ రావూఫ్ ను మర్పల్లి, నవాబుపేట్ ఎస్ఐ అరుణ్‌కుమార్ ను వీఆర్ వికారాబాద్ కు, పరిగి ఎస్ఐ సంతోష్‌కుమార్ ను వీఆర్ వికారాబాద్ కు, దౌల్తాబాద్ ఎస్ఐ రవి ను సీసీఎస్ వికారాబాద్ కు, కరణ్‌కోట్ ఎస్ఐ విఠల్‌రెడ్డి ని సీసీఎస్ వికారాబాద్ కు, యాలాల ఎస్ఐ గిరెన్న ను వికారాబాద్ ఎస్ఐ -1, బషీరాబాద్ ఎస్ఐ పి.శంకర్‌ను సీసీఎస్ వికారాబాద్ కు, పెద్దేముల్ ఎస్ఐ ప్రశాంత్‌వర్ధన్ ను కోడంగల్ ఎస్ఐ-2, వీఆర్ గా ఉన్న బాల వెంకటరమణ ను బొంరాస్‌పేట్ కు, నాగేందర్‌ను పరిగి ఎస్ఐ -2, మూడ్ అంబారియా ను తాండూరు టౌన్, శ్రీనివాస్‌ను బషీరాబాద్ ఎస్ఐ-2, వికారాబాద్ లో ఉన్న సత్యనారాయణరాజు ను యాలాల ఎస్ఐ-2 గా బదిలీ అయ్యారు.

## బిల్లులు చెల్లించాలని ఎంఇఓకు భోజన కార్మికుల విజ్ఞప్తి



**ఘట్‌కేసర్, జూలై 19, ప్రభాతవార్త:** మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం సిఐటియు నాయకులు చింతల యాదయ్య ఆధ్వర్యంలో కార్మికులు ఘట్‌కేసర్ ఎంఇఓ శ్రీధర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రతినెలా మధ్యాహ్న భోజన కార్మికులకు గుడ్డు, పిల్లల భోజనానికి సంబంధించిన బిల్లులో ఒకేసారి వేయాలని, గ్యాస్ సిలిండర్, పొయ్యి ప్రతి పాఠశాలకు ఇవ్వాలని వారు కోరారు. గత ఐదు నెలలుగా బిల్లులు రాక మధ్యాహ్నభోజన కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వేతనాలు కూడా రాకపోవడంతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కార్మికుడికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈసందర్భంగా ఎంఇఓ శ్రీధర్ మాట్లాడుతూ వారంరోజుల్లో అందరికి బిల్లు మంజూరు చేసేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్మికులను ప్రధానోపాధ్యాయులు వేధిస్తే తమకు సమాచారం ఇవ్వాలని విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈనెల 25వ తేదీ వరకు బిల్లులు రాకుంటే పాఠశాలల్లో భోజనం వండకుండా ఎంఆర్‌సీ భవనం ముందు రిలేనిరాహారదీక్షకు కూర్చుంటామని ఎంఇఓకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో శ్రీనివాస్ పుష్ప, శోభారాణి, కవిత, భాగ్య, అఫ్జల్‌బి రహిమా సుల్తానా, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## ధారూర్ నూతన ఎస్ఐగా రాఘవేందర్

**ధారూరు, జులై 19, ప్రభాతవార్త:**




ధారూర్ మండల నూతనఎస్సైగా సున్నం రాఘవేందర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించే ఎస్సై అనిత బదిలీపై వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ వెళ్లారు.
ఆమె స్థానంలో నూతన ఎస్సైగా సున్నం రాఘవేందర్ బాధ్యతలు స్వీకరించారు.
ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలకు సరియైన విధంగా న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. ముఖ్యంగా మండల ప్రజల రక్షణకు, భద్రతకు, అక్రమాల నివారణకు, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని అన్నారు.

## అడిట్‌శాఖ జెడి రాముకు సన్మానం

**ఘట్‌కేసర్, జూలై 19, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ఆడిట్ సంయుక్త సంచాలకులు పి.రామును ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు-మాజీ వార్డుసభ్యులు కొరుబోతు నాగరాజు సన్మానించారు. ఆడిట్ కార్యాలయంలోజేడిరామునుమర్యాదపూర్వకంగా కలిసిన నాగరాజు ఆయననుశాలువాతోసన్మానించారు. పలువిషయాలపై జేడితో చర్చించారు. మిషన్‌భగీరథ ఈఈ పి.లక్ష్మినారాయణ,ఎస్.సతీష్, ఎం.బాలులు పాల్గొన్నారు.

## 'విప్' నిధులు దుబారా !

### కాంట్రాక్టర్లకు కల్పతరువుగా జర్నలిస్టు కాలనీ
### గుడిసె కూడా లేని కాలనీకి డీఎంఎఫ్‌టీ రోడ్డు
### ప్రశ్నించే హక్కు కోల్పోయిన పాత్రికేయులు








**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
అక్కడ పేరుకే జర్నలిస్టు కాలనీ. రెండెకరకాల కోసం కాలనీ బోర్డు నిర్మించారు. ఇది ఏర్పాటు చేసి కూడా పదేళ్లు గడిచాయి. కానీ అక్కడ ఉన్నదంతా బడా నేతల ఫాంహౌజ్‌లు. ఇప్పటి వరకు జర్నలిస్టులు ఒక్క గుడిసె కూడా కట్టలేదు. తరచూ రోడ్ల నిర్మాణానికి మాత్రం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూనే ఉంది. తాజాగా జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ (డీఎంఎఫ్‌టీ) ద్వారా రూ.30 లక్షలు మంజూరు చేశారు. ఆ నిధులతో రోడ్డు పనులు చకచకా పూర్తి చేశారు. జనం లేని కాలనీకి నిధులు కేటాయించడం వెనక బడా నేతల వ్యూహం ఉందని ఆరోపణలు వస్తున్నాయి. పైగా ఆ రోడ్డు మీదుగా మరో గ్రామానికి వెళ్లేందుకు అవకాశాలు లేవు. పక్కా తమ స్వార్థం కోసమే వేసుకున్న సర్కారీ రోడ్డుపై వివరాలు..

**నేతల ఫాంహౌజ్‌కు రహదారి**
తాండూరుమండలం అంతారం శివారులో 2012-13లో పట్నం సునీతామహేందర్‌రెడ్డి కాలనీ ఏర్పాటు చేశారు. తాండూరు - పెద్దేముల్ ప్రధాన రహదారికి ఆనుకుని జర్నలిస్టు కాలనీ వరకు గతంలో ఫార్మేషన్ రోడ్డు వేశారు. తర్వాత జడ్పీ నిధులతో సీసీ రోడ్డు నిర్మించారు. ఇదే రోడ్డుకు ఇటీవల డీఎంఎఫ్‌టీ ద్వారా ప్రభుత్వ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి తన ఎమ్మెల్సీ కోటా కింద రూ.30 లక్షలు మంజూరు చేశారు. వారం రోజుల క్రితమే రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేశారు.

**విశేషమేమిటంటే..**
ఈ గుట్టపై పెద్ద ఎత్తున ఎకరాల వ్యవసాయ భూములు, బడా నేతల ఫాంహౌజ్‌లు ఉన్నాయి. తక్కువ ధరలకు కొనుగోలు చేసినభూములను ఎక్కువ ధరలునిర్ణయించారు. కొన్ని భూములను అమ్మకానికి పెట్టారు. అక్కడ రెండు ప్రధాన రాజకీయ పార్టీల నేతల భూములు ఉన్నాయి. రోడ్డు నిర్మాణానికి మాత్రం అంతా ఐకమత్యంగా ఉన్నారు.

**కాంట్రాక్టర్లకు కల్పతరువుగా జర్నలిస్టు కాలనీ**
2010లో జర్నలిస్టులకు ప్రభుత్వ భూమి కాకుండా పట్టా భూములు ఇవ్వాలని యోచించారు. అప్పట్లో తాండూరు గ్రామీణ విలేకర్లు ఎమ్మెల్యేగా ఉన్న ప్రస్తుత విప్ మహేందర్‌రెడ్డిని ఆశ్రయించారు. ఎక్కడైనా రెండు ఎకరాల పట్టా భూములు కొనుగోలు చేస్తామని, అందులో సగభాగం డబ్బులు భరించాలని ఎమ్మెల్యేను కోరారు. ఆయన సతీమణి జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పేరిట కాలనీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అందుకు సమ్మతించిన మహేందర్‌రెడ్డి సగం డబ్బును విరాళంగా ఇచ్చారు. అంతారం గుట్టపై రెండు ఎకరాల భూములు కొనుగోలు చేశారు. అప్పట్లో ఇద్దరు కాంగ్రెస్ నేతల (ప్రస్తుతం బీఆర్‌ఎస్) వద్ద కొనుగోలు చేసిన భూములను విలేకర్లకు రిజిస్ట్రేషన్ చేశారు. అయితే, స్థలం తమదంటూ కొందరు నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ చేసి పదేళ్లయినా ప్లాట్లు ఎక్కడున్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. అప్పటి నుంచి ఇప్పటిదాకా పలువురు ఎమ్మెల్యేల దృష్టికి తెచ్చారు. కానీ సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పటి వరకు ఒక్క గుడిసె కూడా కట్టలేకపోయారు. ఇదే క్రమంలో నేతల ఫాంహౌజ్‌లకు వెళ్లేందుకు మాత్రం దర్జాగా సీసీ రోడ్లు వేస్తున్నారు. ఇప్పటికీ మూడుసార్లు నిధులు మంజూరు చేశారు. రోడ్లు లేని అనేక కాలనీలను, గ్రామాలను విస్మరించి ఫాంహౌజ్‌ల కోసం రోడ్లు నిర్మించడం పట్ల జనం విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనాన్ని దుబారా చేయడం తగదని అంటున్నారు.

## శ్రీవారి పవిత్రోత్సవాలకు అంకురార్పణ

### భక్తుల గోవింద నామస్మరణలతో మరుమ్రోగిన ఆలయం



**కొడంగల్,జులై 19ప్రభాతవార్త:**ఎదల పెన్నిదిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలు భక్తుల గోవింద నామస్మరణల మధ్య ప్రారంభమైయ్యాయి.తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుసంధానంగా కొనసాగుతున్న కొడంగల్ శ్రీవారి ఆలయంలో తిరుమల తిరుపతి మాదిరిగానే వైఖానస ఆగమశాస్త్రం ప్రకారం టీటీడీ అర్చక బృంధం అద్వర్యంలో శ్రీవారి పవిత్రోత్సవాలు నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా కొనసాగనున్నాయి.ఆగమోక్తంగా కొడంగల్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలు కొనసాగనున్నాయి.పవిత్రోత్సవాల్లో భాగంగా శనివారం విశ్వగురువు విష్వక్సేనుల అద్వర్యంలో పవిత్రోత్సవాలకు వైభవంగా అంకురార్పణ గావించారు.సాయంత్రం వేళల్లో స్వామివారు విశేష అలంకరణలతో ఆలయం నుంచి ఊరేగుతూ పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని పారువేట మండపంలో శ్రీ విష్వక్సేనుల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అక్కడే భూమాతకు పూజలు చేశారు.అమె అనుమతితో పుట్టమన్నును సేకరించారు.దీన్నే మృత్సంగ్రహనం అంటారని అర్చకులు తెలిపారు.ఇలా సేకరించిన పుట్టమట్టిని నెత్తిన పెట్టుకొని అర్చకులు,విష్వఓప్సనుల వారి వెంట నడుస్తూ ఆలంలోపల ప్రాకారంలో వేంకటేశ్వరస్వామి వారి చుట్టు ప్రదక్షణ నిర్వహించారు.ఆలయనాలుగు మాడవీధుల్లో ఇదే తీరులో తిరువీధి ఉత్సవం నిరక్వహించారు.తిరువీధి ఉతన్సవం అనంతరం పుట్టమట్టిని స్వామివారి ఆలయంలోకి తీసుకొచ్చి పుట్టమట్టిలో నవధాన్యాలను చేర్చి యాగసాలలో మట్టిపాత్రలో మొలకెత్తించే అంకుర్పాణకు అర్చకులు శ్రీకారం చుట్టారు.ఇలా శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలకు అంకురార్పణం గావించారు.ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు,ఉత్సవాల్లో యాత్రికుల వల్లగానీ,సిబ్బంది వల్లగానీ తెలసి కొన్ని తెలియక కొన్ని తప్పులు జరుగుతుంటాయి.చేసిన తప్పులకు ప్రాయశ్చితంగాపరమాత్మను వినయపూర్వకంగా క్షమాపణను ఆగమోక్తంగా కోరటం కోసం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారని అర్చకులు తెలిపారు.ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు స్నపనతిరుమంజనం,పవిత్ర ప్రతిష్టి,రెండో రోఉ పవిత్ర సమర్పణ,చివరి రోజు పూర్ణాహుతి నిర్వహించడం జరుగుతుందని అర్చకులు తెలిపారు.స్వామివారి ఊరేగింపులో టీటీడీ అర్చక బృంధం,ఆలయ అర్చకులు,ఆలయ ధర్మకర్తలు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## రోడ్డు ఆక్రమణలకు గురౌతున్నా పట్టించుకోని మున్సిపల్ అధికారులు

### వినాయక్ నగర్ కాలనీ వాసుల ఆరోపణ



**మేడ్చల్, జూలై 19. ప్రభాతవార్త ః**
మేడ్చల్ పట్టణంలోని వినాయక నగర్ కాలనీ రోడ్డు ఆక్రమణలపై మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్‌రెడ్డికి కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. కాలనీ ప్రవేశ ద్వారం వద్ద 44 వ జాతీయ రహదారికి వెళ్లే రోడ్ నెం.1లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై, వ్యాపార కార్యకలాపాలపై చర్యలు తీసుకోవాలని ఆ కాలనీకి చెందిన నరేందర్‌రెడ్డి ఫిర్యాదులో డిమాండ్ చేశాడు. అప్పటి గ్రామ పంచాయతీ లేఅవుట్ ప్రకారం వినాయక నగర్ కాలనీలోని రోడ్ నెం.1లో 32 అడుగుల వెడల్పు ఉండాలని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ రోడ్డులో ఒక వాణిజ్య భవనం, హోటల్ భవనం రహదారిని ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్నాయని ఫిర్యాదులో తెలిపారు.
హోటల్ యజమాని రోడ్డుపైనే మిర్చి బండి, ఇతర ఆహార పదార్థాలను విక్రయించడమే కాకుండా రోడ్డుపై ఏకంగా 7 అడుగుల మేర మెట్లను అక్రమంగా నిర్మిస్తున్నాడని నరేందర్ రెడ్డి ఆరోపించారు. ఈ నిర్మాణాలకు ఎటువంటి అడ్డంకులు లేకుండా కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. తానతో పాటు కాలనీ సభ్యులు రోడ్డును 32 అడుగుల మేర వదిలి నిర్మాణాలు చేపట్టాలని అభ్యర్థించగా సదరు ఇంటి యజమాని ఏమి చేసుకుంటారో చేసుకోండి, నా ఇష్టం వచ్చినట్టు కట్టుకుంటానని బెదిరించినట్లు కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఆక్రమణల కారణంగా కాలనీలోకి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, వాహనదారులు, పాదచారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని నివాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తక్షణమే స్పందించి, అక్రమ నిర్మాణ పనులు, ఆక్రమణలను నిలిపివేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరారు.

## రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ..



**.దుద్యాల్, జులై 19, ప్రభాతవార్త:** రేషన్ కార్డులు జారీ చేయడం నిరంతర ప్రక్రియ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఎంసీ వైస్ చైర్మన్ వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అవుటి శేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య లతో కలిసి నూతన రేషన్ కార్డుల ు పంపిణీ చేశారు. మండలంలో 452 కొత్త రేషన్ కార్డులు, 900 మార్పులు, చేర్పులకు సంబంధించిన మొత్తం 1352 రేషన్ కార్డులు మంజూరైనట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టింది అన్నారు.
10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ు ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబ సభ్యులకు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకొ నుటకు నిర్దేశిత తేదీ లేదని, ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు చెందిన బడుగు బలహీన వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.
ఒషన్ బియ్యాన్ని అమ్ముకో వద్దని అన్నారు.నిధుల కొరత ఉన్నప్పటికీ ప్రజలకుఇచ్చిన హామీల ు నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాల ు అమలు చేస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఉప తహసిల్దార్ వీరేష్ బాబు, పిఎసిఎస్ డైరెక్టర్ ఖలీల్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవి నాయక్, యాదవ సంఘం ప్రెసిడెంట్ నరసింహులు, శ్రీశైలం గౌడ్, ఖాజ, సత్యనారాయణ పాల్గొన్నారు.

## దూసుకెళ్లిన పాఠశాల బస్సు




### విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం

**మేడ్చల్, జూలై19. ప్రభాతవార్త ః** విద్యార్థులను తీసుకెళ్తున్న ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు రోడ్డు పక్కకు దూసుకెళ్లిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మేడ్చల్ పట్టణంలోని చాణక్య విజన్ స్కూల్ కు చెందిన బస్సు విద్యార్థులను తీసుకొస్తుండగా ఎల్లంపేట మున్సిపాలిటి పరిధిలోని లింగాపూర్ గ్రామం వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లి పక్కగా ఉన్న మురికి కాల్వలో బస్సు చక్రాలు పడిపోయి పక్కకు ఒరిగింది. దీంతో విద్యార్థులు ఒక్కసారిగా భయాందోళనకు గురై ఏడుపులు బొబ్బలు పెట్టారు. ఆ సమయంలో బస్సులో 12మంది విద్యార్థులు ఉండగా అందులో ఒకరి పెదవుకు తీవ్ర గాయమై చిట్లి పోగా,మిగిలిని వారికి స్వల్ప గాయాలయ్యాయి. ఘోరప్రమాదం తప్పిపోవడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, పాఠశాల యాజమాన్యం ఘటనా స్థలానికిచేరుకుని చికిత్స నిమిత్తం విద్యార్థులను మేడ్చల్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ అజాగ్రత్త వల్లే ఈ ప్రమాదం జరిగిందనే స్థానికులు ఆరోపించారు. అధికారులు పట్టించుకుని పాఠశాల బస్సుల భద్రతపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

## గ్రామ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకి వినతి



**శామీర్‌పేట్, జులై19, ప్రభాతవార్తః**
శామీర్‌పేట్ మండలం పొన్నాల గ్రామ సమస్యలను పరిష్కరించాలని శనివారం మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి బిజేపి మండల ప్రధాన కార్యదర్శి రాయిశ్రీకాంత్‌వినతి పత్రాన్ని అందజేశారు .ముఖ్యంగా గ్రామంలో ఉన్న డ్రైనేజీ,రోడ్డు,వీధి దీపాల సమస్యలను తీర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంఛార్జి రాగిరి మురళిగౌడ్,నాయకులు జాప సాయి,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

### 30 ఫీట్ల జెండా కట్ట కోసం భూమి పూజ

ధారూరు, జులై 19, ప్రభాతవార్త: ధారూర్ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ జెండా కోసం 30 ఫీట్ల కట్ట ను నిర్మించడానికి మండల బిజెపి అధ్యక్షులురాజు నాయక్ ఆధ్వర్యంలో శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి సూచనల మేరకు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు మాధవరెడ్డి, వికారాబాద్ బిజెపి అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, మిట్ట పరమేష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి, రాములు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాచ శ్రీనివాస్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షులు చరణ్ రెడ్డి, సాహూ శ్రీలత, మాజీ సర్పంచ్ వెంకటయ్య, యాదగిరి, పిఎసిఎస్ డైరెక్టర్లు గోపాల్ రెడ్డి, టౌన్ బీజేపీ అధ్యక్షులు ఎస్కి శిరీష, పాల్గొన్నారు

# బోనమెత్తిన విద్యార్థులు



**నవాబుపేట జూలై 19,ప్రభాతవార్త** : మండల పరిధిలోని పులుమామిడి ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో శనివారం గ్రామదేవతల కటాక్షంకోసం విద్యార్థులు బోనమెత్తారు. పాఠశాల నుండి ఊరేగింపుగా వెళ్లి బోనాలను గ్రామదేవతలకు సమర్పించారు.చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగాదీవించాలనిగ్రామదేవతలనుకోరుకున్నారు. బాలికలు బోనమెత్తారు, బాలురు కొందరు పోతరాజు వేశధరణ చేశారు. డప్పుల దరువులకు తగిన విధంగా వచ్చిరాని నృత్యం చేస్తూ బోనాల ఊరేగింపును రక్తికట్టించారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు సహితం వారి విన్యాసాలకు ఫిదా అయ్యారు. ప్రశంచించారు. గతంలో విద్యార్థులు ఏనాడు నిర్వహించని బోనాల పండగనునిర్వహించినందుకు విద్యార్థుల సంతోశానికి అవదులు లేకుండాచిందులువేశారు.ఈవేడుకలునిర్వ హించడంతో మతసామరశ్యంతో పాటువిద్యార్థుల్లో సమన్వయం పెంపొందేందుకుఎంతగానే ఉపయోగ ి పడతాయని గ్రామస్తులు కొనియాడారు.ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, ఉపాధ్యాయులు గోపాల్,పూలమ్మ,విజయ,సుజాత, అంగన్వాడ ి వాలంటీర్లు, సంపతి, భవాని,ఆయాలుసువర్ణ,రేణుక పాల్గొన్నారు.

## ఆమనగల్లులో..అరబిందో స్కూల్లో బోనాల సందడి



**ఆమనగల్లు,జూలై19 , ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని అరబిందో ఉన్నత పాఠశాల ప్రిప్రైమరి తరగతుల విద్యార్థులు బోనాలతో సందడి చేశారు. అషాడమాసం పురస్కరించుకుని పాఠశాల యాజమాన్యం బోనాల ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలోని ప్రిప్రైమరి విద్యార్థులు మట్టికుండలను, వేప ఆకులతో అలంకరించుకుని పాఠశాలకు హాజరైనారు. సాంప్రదాయదుస్తులతో తలమీద బోనం కుండలు ఎత్తుకుని సందడి చేశారు. అమ్మవార్లకు బోనం సమర్పించి మొక్కులు తీర్చుకోవడం తెలంగాణ ప్రాంతంలో అనాధిగా వస్తున్న ఆచారమని పాఠశాల యాజమాన్యం, కరస్పాండెంట్ నల్లబోలు సుధీర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ప్రిప్రైమరి ఉపాధ్యాయునులు సౌజన్యరెడ్డి, లలిత, శోభ, భార్గవి, సింధు, ప్రేమలత ఉన్నారు.

## సెరినిటీలో ఘనంగా బోనాల ఉత్సవాలు



**కీసర,జులై19,ప్రభాతవార్తః**నాగారం సెరినిటీలో పాఠశాలలో శనివారం ఘనంగా బోనాల ఉత్స వాలను నిర్వహించారు.ఈ సందర్భంగా సెరినిటీ పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత మాట్లాడుతూ మన సంస్కృతి,సాంప్రదాయాలను భావితరాలకు అందివ్వడం మన భాధ్యత అని పేర్కొన్నారు.పాఠశాలలో బోనాల పండుగను రంగరంగ వైభవంగా అత్యంత ఆనందోత్స హాలతో,ఆటపాటలతో జరుపుకున్నారు .పోతరాజు, అమ్మవార్ల వేషదారణలో చిన్నారులు అందరిని ఆకట్టుకున్నారు. పాఠశాల కరస్పాడెంట్‌నోములజంగిరెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు అర్థికంగా ఎదగాలి

**కీసర,జులై19,ప్రభాతవార్తః** మహిళలు అన్ని రంగాల్లో ఆర్ధికంగా ఎదగాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ వెంకట్‌రెడ్డి అన్నారు.శనివారం మున్సిపల్ ఆవరణలో ఎంఈపిఎంఏ ఆధ్వర్యంలో వివిద స్వయం సహాయకసంఘాలమహిళలలువారు తయారు చేసిన ఉత్పత్తులు, రుచికరమైన తెలంగాణ ఆహర పదార్దాలను,పిండివంటలను ప్రదర్శనను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఒకరిపై ఆధారపడకుండా స్వయం సహాయక సంఘాల ద్వారా వ్యాపారాలు చేసుకోవాలన్నారు.అనంతరం సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు.రోడ్డుకు ఇరువైపులా చెత్తను,పొదలనుతొలగించడంజరిగిందన్నారు. డిఈఈ బాలమురళి, మున్సిపల్ మేనేజర్ వెంకటేషం,శానిటరీ ఇన్స్‌పెక్టర్ ప్రభు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన రేషన్‌కార్డుల పంపిణీ



**దౌల్తాబాద్,జూలై 19,ప్రభాతవార్త:**దౌల్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారంరోజు తహసీల్దార్ గాయత్రి నూతన రేషన్‌కార్డులనుపంపిణీచేశారు.ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ. ..మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 235 మందికి నూతనరేషన్ కార్డులను పంపిణీ చేయడంజరిగిందని అన్నారు.మండలంలోని అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**చౌడపూర్‌జులై19 ప్రభాతవార్త** : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలు,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీల అధ్యక్షులకు, కార్యకర్తలకు చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ సూచించారు.. శనివారం చౌడాపూర్ మండలం లో, పరిగి ఎంఎల్ఏ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, చౌడాపూర్ మండల అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులను నియమించారు..మరికల్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా నడిమింటి శివకుమార్,మక్తావేంకటాపూర్‌కేతావత్‌సంతోష్,మల్కాపూర్‌చిన్నకురువ రాములు,మందిపాల్ బచ్చలి మల్లేష్, పురుషంపల్లి కృష్ణారెడ్డి లను అధ్యక్షులుగా,పలువురుని కమిటీసభ్యులుగా ఎన్నుకున్నారు.

# మహిళల సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

. 2609 సంఘాలకు రూ. 2.80కోట్లు మంజూరు
. మహిళా శక్తి సంబురాలలో ఎమ్మెల్యే పంపిణి
తెలంగాణసంస్కృతిచాటేలామహిళాశక్తి సంబురాలు



ఆమనగల్లులో మహిళా సంఘాలకు చెక్కు నమూనాను అందజేస్తున్న

**ఆమనగల్లు,జూలై19,ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందిస్తున్న ప్రజాపాలనలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగామార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మహిళల ఆర్థిక సాధికారితసాధన కొరకు రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వం అనేకపథకాలు రూపొందించి అమలుచేస్తుందన్నారు. పట్టణంలోని శ్రీలక్ష్మీ గార్డేన్స్‌లో శనివారం జరిగిన ఇందిరా మహిళాశక్తి సంబురాలు, వడ్డీలేని ఋణాల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డిముఖ ్యఅతిథిగా హాజరైచెక్కుల పంపిణి ప్రారంభించారు. జరిగిన మహిళాశక్తి సంబురాల సమావేశానిక ి ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాలమండలాల నుండి ఐకేపి మహిళాసంఘాల సభ్యులు పెద్దఎత్తున హాజరైనారు. నాలుగు మండలాల నుండి విచ్చేసిన మహిళా సంఘాల సభ్యులతోశ్రీలక్ష్మిగార్డేన్స్ క్రిక్కరిసిపోయింది.ఈసందర్భంగా డిఆర్‌డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డితోపాటు మార్కెట్ కమిటి చైర్మన్ యాటగీతనర్సింహ్మా, ఉపాధ్యక్షుడు గూడూరు భాస్కర్‌రెడ్డి, పీఏసిఎస్ చైర్మన్, డిసిసిబి సభ్యుడు గంప వెంకటేశ్‌గుప్తలు హాజరైనారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మహిళలకు అందలం వేస్తున్నారని, వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటునందించి వారిని వ్యాపార వేత్తలుగా మార్చేందుకు ప్రజాప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే వివిధ రంగాలలో మహిళలకు ప్రాధ్యాతనిస్తున్నారని కొనియాడారు. పెట్రోల్‌బంకులు, ఆర్టీసీ బస్సులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్ల ద్వారా మహిళలను పారిశ్రామిక, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలతో వారికి విరివిగా అవకాశాలు కల్పిస్తున్నారని చెప్పారు.

2011లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్సాఆర్ మహిళలకు వడ్డీలేని రుణాలను అందించి శ్రీకారం చుట్టారని తెలిపారు. అయితే గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం మాత్రం మహిళల సాధికారితను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. వడ్డీలేని రుణాలను మాత్రం బీఆర్‌ఎస్ పాలనలో నిర్వీర్యం అయ్యాయని ఘాటుగావిమర్శించారు. మహిళల ఆర్థికఎదుగుదలకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ నేతలను గెలిపించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మహిళలను కోరారు. అనంతరం నాల్గు మండలాలకు చెందిన 2609మహిళా సంఘాలకు మంజూరైన రూ.2.79, 62,942లను కార్యక్రమాన్ని నమూన చెక్కుతో ప్రారంభించారు. ఆమనగల్లు, తలకొండపల్లి ,మాడ్గుల, కడ్తాల ఐకేపి ఏపిఎంలు వెంకట్‌రెడ్డి,సబితాదేవి,శ్రీదేవి, సుదర్శన్‌రెడ్డి, రాజేశ్వరి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శోభారాణి, స్వప్న, శైలజ, కవిత, సిఎ జానకిరామ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ మాజీ సభ్యుడుఆయిళ్ళశ్రీనివాస్‌గౌడ్,శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, బట్టుకిషన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జగన్, వస్పుల మానయ్య, వస్పుల శ్రీకాంత్, కృష్ణా నాయక్, నరసింహ్మా, మార్కెట్ కమిటి డైరెక్టర్ వస్పుల శ్రీకాంత్, కృష్ణానాయక్,డోకూరి ప్రభాకర్‌రెడ్డిలు ఉన్నారు.

### 23న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జులై19) :** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలతో పాటు కార్పోరేట్, ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు ప్రకటించాయి. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్ల శ్రీకాంత్, సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్‌లు మాట్లాడుతూ కార్పోరేట్, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను అనేకరకాల ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆరోపించారు. బకాయిఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్ మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని, అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించి, ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు సుమేర్, కార్యదర్శి శివశంకర్, కార్తీక్, ప్రకాష్ పాల్గొన్నారు.

### లైన్‌మెన్ చెన్నయ్య సస్పెండ్

**జిల్లేడుచౌదరిగూడెం,జులై,19,** (ప్రభాతవార్త): జిల్లెడు చౌదిగూడ మండలంలోని గాలిగూడ గ్రామంలో ఈ నెల 17వ తేదిన జరిగిన విద్యుత్ ప్రమాదానికికారకులైన లైన్‌మెన్ చెన్నయ్యపై సంబంధిత ఉన్నథాదికారులు సస్పెండ్‌వేటు వేశారు. చెన్నయ్యపై సస్పెండ్‌తో పాటు విధుల నుంచి తొలగిస్తునట్లు ఉత్తర్వులు జారీశారు. అలాగె ఏఈ, డిఈలకు షోకాజ్ నోటిసులుజారి చేసినట్లుడీఈశ్యాంసుందర్‌రెడ్డి తెలిపారు. విధి నిర్వహనలో అలత్వం వహిస్తే శాఖ సరమైన చర్యలు తప్పవని ఆయన పెర్కొన్నారు.

### ఆమనగల్లు తరలిన మహిళా గ్రూపు సభ్యులు

**తలకొండపల్లి జూలై 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో మహిళా గ్రూపులకు ఇచ్చిన మాట ప్రకారం మహిళ సంఘాలకు వడ్డీ లేని ఋణాలుమంజూరి చేసినట్లు తల కొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకురి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం తలకొండపల్లి మండలంలోని ఆయా గ్రామాల నుంచి ఆమనగల్ పట్టణంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే మహిళా గ్రూపు సభ్యులకు వడ్డీ రుణాలను అందించే కార్యక్రమానికి మహిళలతోపాటు ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలకొండపల్లి మండలంలోని మొత్తం 723 మహిళా గ్రూపులకు గాను75,06043 రూపాయలు మంజూరు కావడంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ, ఏపీఎం శ్రీదేవి ,వెంకటాపూర్ మాజీ సర్పంచ్ రమేష్,వెంకటరెడ్డి, యాదవ్,రేణురెడ్డి,డేవిడ్,కానుగుల దశరథం,రాజేందర్ నాయక్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల మహిళ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు

### భారీ వరద రావడంతో ఎదురీదుతున్న చేపలు



**(నందిగామ జిల్లా 19 ప్రభాతవార్త)** నందిగామ మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కుంటలు నిండిపోయాయి. వరద ప్రవాహానికి అక్కమ్మ చెరువులోని చేపలు ఎదురీగుతున్నాయి. ఫరూక్నగర్ మండల ప్రాంతం నుండి చెరువులు, కుంటలు నిండి క్రిందకు అక్కమ్మ చెరువులోకి వర్షపు నీరు వస్తుండడంతో చేపలు ఎదిరీగుతున్నాయి. దీంతో చుట్టుపక్కల గ్రామాల రైతులు, ప్రజలు చేపల కోసం కుస్తీ కొందరుకర్రలతో కొడుతూ, మరి కొందరు వలలతో చేపలను పట్టే పనిలో పడ్డారు. ఏది ఏమైనా వర్షం రాకతో రైతులు హర్షిస్తుండగా.. మరోవైపు భోజన ప్రియులకు చేపలు పట్టడం సరదాగ మారింది.

### వసతి గృహం యస్.ఓగా సమీన

**మర్పల్లి జులై 19 ప్రభాతవార్త:** మర్పల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమపాఠశాల యస్.ఓగా సమీనను నియమించినట్లు మర్పల్లి మండల ఎంఇఓ అంజయ్య తెలిపారు. టీవలకస్తూరా ్బగాందీబాలికల ఆశ్రమ పాఠశా లలో పురుగుల అన్నం వచ్చిందని,వి ద్యార్థులుధర్నాచేయగా మండలస్థాయిఅ ధికారులు, డిఇఓ,మాజీ ఎంఎల్ఏ ,ఆనంద్,లుపలువురు నాయకులు, సందర్శించి వసతి గృహం దుస్థిపై అసంతృప్తి వ్యక్తం చేయగా డిఇఓ రేణుకాదేవి, ఎంఇఓ అంజయ్యలు ప్రత్యే చొరవ తీసకునియస్. ఓను, పిడినిమార్చి కొత్తవారికి యస్.ఓగా సమీన,పిటిగా నందినిని నయమంచి నట్లు ఎంఇఓ అంజయ్యతెలిపారు.

### వీధి దీపాలు వేయించిన సయ్యద్ సాదిక్



**కొందుర్గు,ప్రభాతవార్త,జులై19** :బోనాల పండగను పురస్కరించుకొని సొంత ఖర్చులతో తనస్వగ్రామం శ్రీరంగాపూర్‌లో షాద్‌నగర్ వ్యవసాయ కమిటీ మాజీ వైస్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సయ్యద్ సాదిక్ వీధి దీపాలను వేయించారు.శనివారం ఆయన శ్రీరంగాపూర్,సోమారంపాడ్ గ్రామాల్లోగ్ర ామపంచాయ తీసిబ్బందిసహాయంతో వీధి దీపాలన ఎవిద్యుత్‌స్తంభాలను వేయించారు. విద్యుత్‌దీపాలు వేయించినందుకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలిపారు.

### విద్యార్థులకు దుస్తులు పంపిణీ

**నందిగామ,జులై 19 ప్రభాతవార్త.**:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని, విద్యార్థులు సన్న బువ్వ తిని చక్కగా చదివి ఉన్నతులుగా ఎదగాలని నర్సప్ప గూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ యాదవ్‌అన్నారు. శనివారం నందిగామ మండలం నర్సప్పగూడ హైస్కూల్లో స్థానికేతర విద్యార్థులకుదుస్తులు పంపిణీ చేశారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ బంటారం రాములు, కమిటీ సభ్యులు జంగిలి మల్లయ్య,ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు

### మండలంలో భారీ వర్షం

**జిల్లేడుచౌదరిగూడెం, జులై, 19, ప్రభాతవార్త:**జిల్లెడుచౌదరిగూడ మండలంలో గురువారం నుంచి వర్షం కురుస్తుంది. మండలంలోని ఆయా గ్రామాల్లో గత కొన్ని రోజుల నుంచి వర్షం కురువకపోవడం వల్లన రైతులు వేసిన పంటలు ఎండిపోయే అవకాశం నెలకొంది. గురువారంనుంచి వర్షంకురువడం వల్లన పంటలకు నీరు అందుతుందని రైతులుసంతోషం వ్యక్తంచేస్తున్నారు.శుక్ర, శనివారాలలో కూడవర్షంఅడపదడప కరుస్తుండడం వల్లన పంటలను అదునుగా మారింది. వర్షాలు ఇంకా కురిసి చెరువులు. కుంటలు నీటితో కళకళలాడాలని మండల రైతులు వరుణ దేవున్ని వేడుకుంటున్నారు. మండలంలో వర్షాలు కురువడం వల్లన ఎలాంటి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు.

### మాలలకు స్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పించాలి

చౌడపూర్ జులై 19 ప్రభాతవార్త : వచ్చే స్థానికఎన్నికల్లో మాలలకు సముచితస్థానం కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మరియు ఉపాధి కల్పన భూగర్భగనులశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని హైదరాబాద్ లో కలిసి, వినతిపత్రం అందించారు.. రాబోయే మున్సిపాలిటీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ,గ్రామ పంచాయతీ, ఎన్నికలలో మాలలకు అవకాశం కల్పించాలని అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు బి రాజు,సురేష్,రాష్ట్ర నాయకులు. అనంతరాములు, అధికార ప్రతినిధి ఆర్. రాములు, సలహాదారులు వసంత్ కుమార్,కోశాకారి రత్నం, కో సలహాదారులు ఏబ్బనూర్ అంజిలయ్యసోషల్ మీడియాఎల్ శ్రీనివాస్,చొక్కంపేట ఆంజనేయులు, బి.యాదయ్య బషీరాబాద్ మండల అధ్యక్షులు విజయ్.బి. పోషయ్య పాల్గొన్నారు.

# స్థానిక సమరానికి సిద్ధం కావాలి ..!

-చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



**తాండూరు, జూలై 19, ప్రభాతవార్త:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్దం కావాలని బిజెపి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి అన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా స్థాయి కార్యశాల ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, జిల్లా ప్రబారీ జే శ్రీకాంత్, స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ బాలేశ్వర్‌గుప్తా, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నేతలు సిద్ధం కావాలని సూచించారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని అన్ని స్థానాల్లో ఖచ్చితంగా పోటీ చేయాలని తెలిపారు. ఎంపిటిసి, జెడ్పిటిసి, సర్పంచ్, వార్డు సభ్యులతో పాటు అన్ని స్థానాల్లో పార్టీ అభ్యర్థులు విజయం సాధించేలా కృషి చేయాలని అన్నారు. నాయకులు సైనికుల్లా పని చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించాలని తెలిపారు. ఎన్నికల్లో బిజెపికి ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. ప్రత్యర్థుల దుష్ప్రచారాలను తిప్పికొట్టాని తెలిపారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్‌కుమార్, నాయకులు గాజుల శాంతుకుమార్, బాలి శివకుమార్, కృష్ణ ముదిరాజ్, పటేల్ విజయ్‌కుమార్, జుంటుపల్లి వెంకట్, నాగారం మల్లేశం, సుదర్శన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆలయానికి భరత్ కిరణ్ మొదటి నెల జీతం సమర్పణ

**యాచారం జులై 19 ప్రభాతవార్త :**

యాచారం మండల పరిధిలోని నందివనపర్తి జ్ఞాన సరస్వతి ఆలయానికి నక్కిక్ సింగారం వాస్తవ్యులు చింతపల్లి మంజులరాంరెడ్డి కుమారుడు ప్రభాత్ కిరణ్ ఇన్ఫోసిస్ లో ఉద్యోగం సాధించిన సందర్భంగా మొదటి జీతం 68వేల రూపాయలు సమర్పించారు. ప్రభాత్ కిరణ్ శనివారం కుటుంబ సమేతంగా జ్ఞాన సరస్వతి ఆలయాన్ని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చే జ్ఞాన సరస్వతి అమ్మవారికి మొదటి జీతం సమర్పిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.బీటెక్ పూర్తవగానే అమ్మవారికి మొక్కులు మొక్కానని అమ్మవారి అనుగ్రహంతో ఉద్యోగం లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. సంకల్పంతో పాటు చిత్తశుద్ధి కష్టపడే తత్వం చదువుల తల్లి అనుగ్రహం ఉంటేనే ఉత్తమమైన ఉద్యోగము లభిస్తుందని వారు ప్రగాఢంగా నమ్ముతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు సదా వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మేడిపల్లి రాఘవేందర్ శర్మ, నిఖిల్ కుమార్ రెడ్డి, రుద్రమ, రవీందర్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### భూమిని మార్కెట్ యార్డుకి అందజేస్తున్న కోదండ రెడ్డి

**యాచారం, జులై 19,ప్రభాతవార్త.**

వ్యవసాయం అంటే ప్రాణం రైతు అంటే అభిమానం రైతు సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ (మాజీ ఎమ్మెల్యే) ముదిరెడ్డి కోదండ రెడ్డి 2000 గజాల నాలుగు కోట్ల విలువచేసే భూమిని మార్కెట్ యార్డ కోసం అందజేశారు. శనివారం ముదిరెడ్డి కోదండ రెడ్డి, కమిషన్ సభ్యులు గోపాల్ రెడ్డి, భవాని రెడ్డి లతో కలిసి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో భేటీ అయ్యారు. మంత్రులతో పలు అంశాలు రైతు కమిషన్ బృందం చర్చించారు.యాచారం మండల కేంద్రంలోని బస్టాండ్ పక్క గల రెండు వేల గజాల తన సొంత భూమిని వ్యవసాయ శాఖకు అందజేస్తున్నట్లు మంత్రికి లేక ద్వారా కోదండ రెడ్డి సమర్పించారు. ఆ భూమి విలువ బహిరంగ మార్కెట్లో నాలుగు కోట్లు ఉంటుందని రైతు సంక్షేమం కోసం తను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. యాచారం మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ ను ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని మంత్రి ని కమిషన్ సభ్యులు కోరారు.యాచారంలో రైతు సంక్షేమం కోసం మరింత అభివృద్ధికి కృషి చేస్తామని ప్రభుత్వం రైతు సంక్షేమం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు.

### కారు అద్దాలు ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలి



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జులై19** : పట్టణానికి చెందిన జర్నలిస్టు కేపీ కారు అద్దాలను ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు గుండు అశోక్ పోలీసులను కోరారు. మీడియా వ్యక్తులకు సంబంధించిన ఆస్తులపై దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని, జర్నలిస్టులపై దాడి చేయడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. మరోసారి ఈ తరహా ఘటనలు చోటు చేసుకోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని కోరారు.

### 23న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల పిలుపు

**షాద్‌నగర్,ప్రభాతవార్త,జులై19** : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలతో పాటుకార్పోరేట్, ప్రైవేటువిద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్‌చేస్తూ ఈనెల 23న విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థిసంఘాలు ప్రకటించాయి. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్ల శ్రీకాంత్, సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్‌లు మాట్లాడుతూ కార్పోరేట్, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆరోపించారు. బకాయి ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని, అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించి, ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత ప్రయాణసౌకర్యం కల్పించాలనివారు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు సుమేర్, కార్యదర్శి శివశంకర్, కార్తీక్, ప్రకాష్‌పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో బర్రె మృతి

**.పెద్దేముల్, జులై 19, ప్రభాతవార్త:** విద్యుత్ షాక్‌తో బర్రె మృతిచెందిన సంఘటన పెద్దేముల్ మండలంలోని జనగాం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది.పెద్దేముల్ మండలం జనగాం గ్రామ నివాసి అయిన మదులపల్లి ముకుంద్‌రెడ్డి చెందిన బర్రె ఎప్పటి మాదిరిగానే మేత మేయడానికి వెళ్ళింది. మేత మేసే వద్ద ట్రాన్స్‌ఫార్మర్ కిందికి ఉండటంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడిక్కడే మృతిచెందింది. దీంతో సుమారు రూ. 70 వేలు ఆర్థిక నష్టం వాటిల్లిందని, ప్రభుత్వంతమను ఆదుకోవాలని భాధితుడు ముకుంద్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## వరుణదేవ.. నీ కరుణకు వందనం

19 నందిగామ (ప్రభాతవార్త )

రైతన్నలు సాగు చేసిన పంటలు సమృద్ధిగా పండాలంటే సకాలంలో వర్షాలు కురిసి, వరుణదేవుడు కరుణ చూపిస్తే రైతు ఇంట సిరుల పండగ నిలుస్తుంది.. కానీ సరైన సమయంలో వర్షాలు కురవకపోవడం వల్ల రైతన్నలు వేసిన పంటలు ఎండిపోవడంతో వర్షాలు కురిపించాలని రైతులు వరుణ దేవుని కరుణాకటాక్షాలు కలగాలని వర్షాలు కురిపించమని వేడుకుంటారు. అదే జరిగింది శనివారం మధ్యాహ్నం నందిగామలో వర్షం దంచి కొట్టింది.ఎటుచూసినా నీళ్లే.. ఇంకేముంది వేసిన పంట బతికిందని మురిసిపోయారు.పైగా ఆషాడమాసంబోనాలవేడుకలు రైతన్నలు పొంగిపోయి ఇంటిల్లిపాది అమ్మవారిని కొలిచి విందులు చేసుకొని సంబరాలు జరుపుకున్నారు. నందిగామలో భారీ వర్షం పడడంతో నందిగామ మాజీ సర్పంచ్ వంకాయల రామన్న, మాజీ సింగిల్ విండో చైర్మన్ జిల్లెల్ల ర్నారెడ్డి, షాద్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సి నర్సింలు, మాజీ ఎంపిటిసి దామోదర్ రెడ్డి, మండల బీసీ సంక్షేమ సంఘం నాయకుడు తుమ్మల నరసింహులు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.

### చిరంజీవి వీరాభిమాని నరసింహులు మృతి.

ు (నందిగామ జూలై 19 (ప్రభాతవార్త) మెగాస్టార్ చిరంజీవి ఫ్యాన్ నరసింహులు(45) శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. నందిగామ గ్రామానికి చెందిన చిరంజీవి అలియాస్ సప్పిడి నరసింహులు థియేటర్లో చిరంజీవి సినిమా వచ్చిందంటే చాలు ఆరోజు కంపెనీకి దుమ్మా కొట్టి ఉదయమే టికెట్ లైన్లో ముందు వరుసలో నిలుచుండేవారట. మిత్రులకు సైతం చిరంజీవి సినిమా చూపించి బిర్యానీ తిని పించేవారని చెబుతారు. కంపెనీలోని రికార్డులో చిరంజీవి పేరుతోనే వేతనాలు,ఇతరఅలవెన్సులుతీసుకునేవారట.ఇంటి పేరు మాత్రం.నరసింహులు.. పరిశ్రమలో చిరంజీవిగా పిలువబడుతూ అందరి నోట్లో చిరంజీవిగా మిగిలి పోయిన నరసింహులు చిరంజీవి పేరు ఉండడంతో ఈపీఎఫ్ డబ్బులు రాలేదని, దీంతో కుటుంబం వీధిన పడిందని విచారణ వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమ మూతపడడం,ఈపీఎఫ్ డబ్బులు కోసం దరఖాస్తు చేసుకుంటే ఆధార్ కార్డు, రేషన్ కార్డులో చిరంజీవి పేరు ఉంటేనే డబ్బులు ఇస్తామన్నారు. అస్వస్థత గురై నర్సింలు మృతి చెందడంతో పేదరికంలో ఉన్న అతని కుటుంబం వీధిన పడింది. మానవత దృక్పథంతో మెగాస్టార్ చిరంజీవి తను వీరాభిమాని భార్యాపిల్లలకు చేయూతను అందించాలని కుటుంబీకులు ప్రాధేయ పడుతున్నారు.

### విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

తాండూరు, జూలై 19, ప్రభాతవార్త:



విద్యార్థులు చదువుతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకునేలా పాఠశాలలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎన్నికలు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ ప్రశాంత్, డైరెక్టర్ సతీష్ అన్నారు. తాండూరు పట్టణంలోని పోట్లీ మహరాజ్ దేవాలయంలో ఉన్న క్రిష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాలలో శనివారం విద్యార్థి నాయకుల ఎన్నికలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్, డైరెక్టర్ సతీష్‌లు ఎన్నికల నిర్వాహణను ప్రారంభించగా.. పాఠశాలలోని 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు ఎన్నికల్లో ఉత్సాహంగా పాల్గొని తమ హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌ను ఎన్నుకునేందుకు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఎన్నికలను పారదర్శగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రశాంత్, డైరెక్టర్ సతీష్‌లు మాట్లాడుతూ.. ఓటు విలువ, ఎన్నికల విధానం, నాయకత్వ నైపుణ్యాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థి ఎన్నికల్లో పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు నాయకత్వ లక్షణాలతో పాటు ఓటు హక్కు వినియోగించుకోవడం పట్ల అవగాహన పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు, క్రమశిక్షణ, నాయకత్వం, ప్రశ్నించే తత్వం ఏర్పడుతుందని, వారిలో భయం తొలిగిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.